www.netifocusnews.com


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 15, ఆగస్టు 2025 పేజీలు: 04



# సినిమా పూజా కార్యక్రమంలో చింతా ప్రభాకర్, ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్..




సంగారెడ్డి, ఫోకస్ న్యూస్-ఆగస్ట్ 14:

**సదాశివపేటకు చెందిన డైరెక్టర్ హరి** చందన్ కొత్త సినిమా "సుప్రీం వారియర్స్" భారీగా రామనాయుడు స్టూడియోలో ప్రారంభం. ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ మరియు హర్కిలస్ కెప్టెన్ సినిమాస్ బ్యానర్ల ద్వారా సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ చిత్రం. రామానాయుడు స్టూడియోలో ఘనంగా పూజా కార్యక్రమం మరియు టైటిల్ అండ్ పోస్టర్ లాంచింగ్ కూడా జరిగింది. ఈ చిత్రానికి నిర్మాత పెదపూడి బాబురావు (యూఎస్ఏ) నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుంది లిడైరెక్టర్ హరిచందన్.లి పూజా కార్యక్రమంలో భాగంగా పూజను లిడాక్టర్ శ్రీ మురలీమోహన్ లి తన చేతుల మీదుగా ప్రారంభించారు. సీనియర్ దర్శకనిర్మాత శ్రీ ధవళ సత్యం గారు గౌరవ దర్శకత్వం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ,చింతా ప్రభాకర్ సినిమాకు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అలాగే ప్రముఖ నిర్మాతలు బెల్లంకొండ సురేష్, శివ రాజ్ పాటిల్, మిగతా 2లో..



# మోత్యా తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు..



- తొమ్మిది రోజుల నియమ నిష్టలతో తీజ్ పండుగ నిర్వహిస్తారు
- పెళ్లికాని ఆడపడుచులు కులదేవతలను పూజిస్తారు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఆగస్టు 14:

గిరిజనుల సాంస్కృతిగా పండగ తీజ్ ఉత్సవాలను చందన్ పేట్ మండల్ మోత్య తండా గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగినది గిరిజనుల పండుగ తేజ్ ఉత్సాహాలు పెద్ద ఎత్తున మహిళలు యువతలు అందరూ కలిసి గిరిజన మిగతా 2లో..

# నల్లమల్లలో భారీ నుండి అతిభారీ వర్షాలు





- ఉమామహేశ్వర క్షేత్రం వద్ద విరిగి పడుతున్న కొండ చేరియలు
- సంఘటన స్థలంలో పర్యవేక్షిస్తున్న డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్
- వర్షం తాకిడి వల్ల క్షేత్రానికి రెండు రోజులపాటు భక్తుల నిలిపివేత
- ఉమామహేశ్వర కొండపైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 14:

**రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నల్లమల్లలో** భారీ నుండి అతి భారీ వర్షాలు పడడం పట్ల శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన మహేశ్వర క్షేత్రం అంత కొండ చేరియల నుండి జలపాతంల వరద తాకిడి అధికం కావడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ బృందానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమామహేశ్వర క్షేత్రానికి వచ్చే భక్తులను కట్టడి చేసి నల్లమలలో కురుస్తున్న భారీ వర్షాలకు గుడి ప్రదేశానికి భక్తులను, ప్రజలను రెండు రోజులపాటు ఎవరిని రానివ్వకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్‌కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పాప వినాశనం నుండి శివయ్య వెలసిన గర్భగుడి వరకు ఎత్తైన కొండ మిగతా 2లో..



# మోత్య తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి..)

సంప్రదాయ వేషాధారణలో తొమ్మిది రోజులుగా నియమనే కుష్టతో నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ పండుగను గ్రామ దేవత అయిన శీత్ల భవానిని పూజిస్తూ దీని ద్వారా గ్రామంలో ఉన్న పశువులను ఆయురారోగ్యాలతో కాపాడాలని ఉద్దేశంతో బంజారా సోదరులు చేతుల అమ్మవారిని పూజించి తదనంతరం బంజారా గ్రామస్తులందరూ కలిసి అక్కడ నుంచి వారి సాంప్రదాయాల నృత్యాలతో మేరమ్మ అమ్మవారి దేవస్థానానికి చేరుకోవడం జరిగింది. అక్కడ తీజ్ ఉత్సాహాల కోసం అల్లిన బుట్లలో ఇసుక ఎర్ర మట్టి పుట్ట మట్టి మరియు లను చాలా నియమ నీ కుష్టలతో ఉన్న పెళ్లి కానీ అమ్మాయిల ద్వారా అమ్మవారికి పూజ చేసి అదే రోజు గ్రామ పెద్దయిన మత్రు నాయక్ గోధుమలు తెచ్చి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నానబెట్టడం జరిగినది. అనంతరం తర్వాత రోజు బోట్లలో చల్లి ప్రతిరోజు పెళ్లి కాయని అమ్మాయిల ద్వారా పూజలు చేసి రోజుకు మూడుసార్లు అమ్మవారి పేరుమీద గుడ్లలో నీళ్లు పోయడం జరిగింది. తర్వాత ఎనిమిదవ రోజు సాయంత్రం గనుగోరుకు పూజించి అమ్మవారికి నైవేద్యం పెట్టడం జరిగింది. అదేవిధంగా తొమ్మిదివ రోజు ఉదయము సేవాలాల్ మహారాజ్ కు గ్రామస్తులందరూ కలిసి నైవేద్యము పెట్టడం జరుగుతుంది. తదనంతరము మేరమ్మ అమ్మవారి పేరు మీద పెద్ద ఎత్తున పూజలు చేసి యాటలు బలి ఇవ్వడం జరుగుతుంది. తదనంతరం గ్రామస్తులు అందరూ కలిసి 9 రోజులుగా పూజించిన తీజ్ బుట్లను మహిళలు నెత్తిన పెట్టుకొని గిరిజన సాంప్రదాయాల, వేషధారణలో నృత్యాలు చేసి తదానంతరము గ్రామ పెద్దలకు మరియు యువకులకు ప్లీజ్ మొలకలను వారి పాకిడిలో పెట్టి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు యువకులు దళితులలో పాల్గొనడం జరిగినది.


# ప్రధాని మోదీ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శం

- రంగు రాములు గౌడ్

**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 14:**


దేశ భద్రత, అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. భారత ప్రధాని పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అ ధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి అధ్యక్షతన సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రాము లు గౌడ్, "ఆపరేషన్ సిందూర్లో భారత్ సాధించిన చారిత్రాత్మక విజయం మన యువతలో స్ఫూర్తిని నింపింది. ఈ విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరు జాతీయ పతాకాన్ని గర్వంగా ఎగరేయాలి" అని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఝాన్సీ, పల్లె కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన రాము, నాయకులు తలారి సోమయ్య, ఆనంద్, రవి, కిరణ్, అశోక్, శ్రీకాంత్, ప్రశాంత్, దాసు, నవీన్ పాల్గొన్నారు.

# నల్లమల్లలో భారీ నుండి అతి భారీ వర్షాలు



(మొదటిపేజీ తరువాయి..)

పైనుండి వరద నీరు జలపాతంలా వస్తుండడం వల్ల ముందస్తు ప్రణాళికతో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గురువారం అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్, సీఐ నాగరాజు, ఎస్సై విజయ భాస్కర్ లు సంఘటన స్థలానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో కొండ చేరియలు ఘాటు రోడ్డు మార్గంపై విరిగిపడ్డ దృశ్యాలను చూసి ఆలయం దగ్గర పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రధాన ఘాటు మలుపుల దగ్గర అక్కడక్కడ కొండ చేరయలు విరిగిపడడం వల్ల వెంటనే వాటిని యంత్రాలతో పక్కకి తొలగించేస్తున్నారు. ప్రమాదఘటికలు ఎక్కడెక్కడ ఉన్నాయో డి.ఎస్.పి దగ్గరుండి పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం భారీ వర్షాల వల్ల ఎమ్మెల్యే అందర్నీ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి దుర్ఘటనలు చెందకుండా పలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ బృందానికి తెలపడం జరిగింది. భవిష్యత్తులో ఉమామహేశ్వర క్షేత్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చైర్మన్ తెలిపారు.





## సినిమా పూజా కార్యక్రమంలో చింతా ప్రభాకర్

# ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్

(మొదటిపేజీ తరువాయి..)

మార్కాపురం శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి మరికొందరు రాజకీయ సిని ప్రముఖులు ఈ పూజా కార్యక్రమానికి ఓపెనింగ్‌కి రావడం జరిగింది. చిత్రం నిర్మాణ దర్శకుడు హరిచందన్ మాట్లాడుతూ.. మా ఈ పూజ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులకు, రాజకీయ సిని ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేట పట్టణ వాసిగా సదాశివపేటతో నాకున్న అనుబంధం వల్ల మా టౌన్ కి సంబంధించిన %మీాూ% శ్రీ చింత ప్రభాకర్ ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్ ఆహ్వానించడం జరిగింది. వారు రావడం మా చిత్ర యూనిట్ కి చాలా సంతోషంగా ఎందుకంటే నా గత సినిమాలు చెన్నై లో ముంబైలో ఓపెనింగ్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో నా మొదటి సినిమా ఓపెనింగ్ ఈ సినిమా. అలాగే చిత్ర విషయాలను తెలుపుతూ ఈ సినిమా ప్రొడ్యూసర్ ఎన్నారై అమెరికాలో స్థిరపడిన పెదపూడి బాబురావు అమెరికా న్యూజెర్సీ లో ఒక బిజినెస్ మాన్. తనకు పెదపూడి బాబురావు తనకి మంచి స్నేహ సంబంధం ఉందని తనకు సినిమాల పట్ల గౌరవం ఇష్టం ఉందని తెలుసుకొని తనని కూడా మన తెలుగు ఇండస్ట్రీకి టాలీవుడ్ నుండి ఒక ప్రొడ్యూసర్ గా పరిచయం చేయడానికి ఈ ' సుప్రీం వారియర్స్ ' అనే కథని ఎంచుకోవడం జరిగింది. ఈ సినిమా ప్రధానంగా యుద్ధ సైనికుల కుటుంబాల నేపథ్యంలో సాగుతుంది. టు టైం లైన్స్‌లో పాత్రల చుట్టూ తిరిగే సాంకేతికమైన యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమైన కథగా ముఖ్యంగా ఇండియాలో అందరికీ పరిచయం ఉన్న ఎనిమిది మంది హీరోలని ఒకే సినిమాలో చూపించే ప్రయత్నం చేస్తున్నాము. అందులో ప్రధానంగా కొంతమంది హీరోలని కలవడం జరిగింది. ప్రముఖమైన హీరోలని క్యారెక్టర్లుగా నటించడానికి ఒప్పించడం జరుగుతుంది. త్వరలోనే వారి పూర్తి వివరాలు మా ప్రొడక్షన్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ప్రస్తుతానికి ఈ కార్యక్రమంలో సుప్రీం వారియర్స్ అనేవి ఒక టైటిల్ మరియు మా కాన్సెప్ట్ పోస్టర్ని మా బ్యానర్ ని మా ప్రొడ్యూసర్ ని పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కాబోతుంది. చిత్ర నిర్మాణం పంజాబ్, కలకత్తా, కాశ్మీర్ తో పాటు మన తెలుగు రాష్ట్రాల్లో కూడా షూటింగ్ జరుపుకోబోతుంది. భారీ తారాగణంతో సాంకేతిక నిపుణులతో మొదటి షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ సైనికులకి సైనిక కుటుంబాలకితెలుగు ప్రేక్షకులకి తెలుగు ప్రజలకి నా ద్వారా నా సినిమా ప్రొడక్షన్ ద్వారా ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు.




# ఓట్ చోర్.. గద్దె చోడ్

- ఓట్ల దొంగలు గద్దె దిగండి..
- అచ్చంపేట పట్టణంలో మాస్ క్యాండిల్ ర్యాలీ, ప్రదర్శన
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 14:**

అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి మార్గం వెంట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఓట్ చోర్.. గద్దె చోడ్.. ఓట్ల దొంగలు గజ్జి దిగండి అంటూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపుమేరకు పట్టణంలోని మాస్ క్యాండిల్ ర్యాలీ తోపాటు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఓట్ల చివరికి పాల్పడి అక్రమ పద్ధతిలో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య వాదులుగా మనమందరం గద్యజించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ ఓట్ల చోరిని బహిరంగం చేసి, బిజెపి ప్రభుత్వం ఓట్ల ఉగ్ర బుద్ధిని ప్రజలకు తెలియజేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో కల్పించిన ఓటు హక్కును కొంతమంది ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ఓట్లను చోరీ చేస్తూ ప్రభుత్వాలను తమ ఇష్టానుసారంగా ఏర్పరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని గోడ్డలి పెట్టు లాంటిదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా హక్కులను కలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వ్యాధులు ప్రతి ఒక్కరు కలిసి మోడీ ప్రభుత్వం పైన తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దీని ద్వారా పౌరుల యొక్క ఓట్లను కాపాడుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.



# వరద ప్రవాహాల దగ్గర రోడ్డు దాటే ప్రయత్నం చేయకండి





### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వరద ఉధృతంగా ప్రవహిస్తున్న రోడ్డు నుండి పాదచారులు, వాహనాలు దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ గురువారం వనపర్తి మండలం అంకూర్ గ్రామం వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్వయంగా పరిశీలించారు. బుద్ధారం కుడి కాలువ పొంగి పోర్లడంతో జంగమయ్య పల్లి, బలిజపల్లి చెరువుల ద్వారా నీటి అలుగు పారి అంకురు వద్ద ఘనపూర్ వనపర్తి రోడ్డుకు అడ్డంగా పారిన నీటి పరిశీలించి రెండు వైపుల పోలీస్ సిబ్బంది నిలబడాలని, పాదచారులు కానీ, వాహనదారులు కానీ రోడ్డు దాటకుండా రోడ్డు మూసివేసి కాపలా కాయాలని ఆదేశించారు. రోడ్డుపై నుండి ప్రవాహం తగ్గే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ డిఈఈ ని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కాజ్ వే ల ద్వారా, రోడ్డుపై నుంచి నీటి ప్రవాహం ఉంటే ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖఅధికారులు తదితరులు ఉన్నారు.



# పతాకావిష్కరణకు పట్నం మహేందర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జరిగే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరుకానున్నారని కలెక్టర్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఉదయం 9:30 గంటలకు ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించనున్నారు.

# బందరు దొడ్డిని తలపించేలా కడుకుంట్ల బీసీ గురుకుల పాఠశాల

### -గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి

### -బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నాగవరం రేకుల షెడ్డులో నడుస్తున్న బీసీ గురుకుల పాఠశాలను విద్యార్థుల సౌకర్యార్థం వైటిసి బిల్డింగులోకి మార్చాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం వనపర్తి జిల్లా నాగవరంలోని మహాత్మా జ్యోతిభా పూలే బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

కడుకుంట్ల బీసీ గురుకుల పాఠశాలను ఇక్కడ నిర్వహిస్తున్నారని, ఈ పాఠశాలలో 465 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యా బోధన, భోజనం అన్నీ బాగానే ఉన్నాయని, కానీ వసతి మాత్రం చాలా దారుణంగా ఉందని, బందరు దొడ్డిని తలపిస్తుందన్నారు.

గత ప్రభుత్వం గురుకులాలను అట్టహాసంగా ఏర్పాటు చేసి, పక్కా భవనాలను నిర్మించడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచడమే గాక, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను కూడా భర్తీ చేసిందన్నారు. గురుకులాలకు పక్క భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత భవనాలు నిర్మించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ విద్యార్థులకు తగిన వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడి పాఠశాలను వేరే చోటికి మార్చాలని స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఛాల ఫోన్ చేసి మాట్లాడారు.. స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా వేరే చోటికి తరలించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు, యశ్వంత్, బాలరాజు మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు ప్రజా సమస్యలను వెలికి తీయాలి

### -పాత్రికేయ భవన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పాత్రికేయులు ప్రజల సమస్యలను వెలికి తీయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పాత్రికేయుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు. నిజాలు నిర్ధారించుకొని రాసే




వార్తలకు ఎప్పటికీ ప్రజాధరణం ఉంటుందని మొక్కుబడి వార్తలు వ్యక్తిగత విమర్శలతో కూడిన వార్తలు నిరాధార వార్తలు మనుషుల మధ్య వ్యత్యాసాన్ని పెంచుతాయే తప్ప దేనికి ఉపయోగపడవని అలాంటి వార్తలను రాసేవాళ్లను సైతం ప్రోత్సహించరాదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయకుమార్, శ్యాంసుందర్, రవి నాయక్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# దాతల దాతృత్వం.. పెయింట్స్ అదుర్స్

### -ఆర్థిక దాతలకు అంతులేని వందనాలు తెలిపిన హెచ్ఎం బండి శ్రీనివాసులు

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల కేంద్రంలోని సిపిఎస్ ప్రాథమిక పాఠశాల దాతల దాతృత్వంతో రంగు రంగుల చిత్రాలు, దేశ నాయకుల ఫోటోలు, సైంటిస్టుల చిత్రాలు, పిల్లలను ఆకర్షించే కార్టూన్లతో వెలుగుతోంది. తాము చదివిన పాఠశాలకు ఏదైనా సహకారం చేయాలనుకున్నారేమో కానీ పూర్వ విద్యార్థులంతా ఒక్కటై ఒక లక్ష ఇరవై వేలు జమ చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి శ్రీనివాసులు కు అందజేశారు. పూర్వ విద్యార్థుల దాతృత్వానికి మంత్రముగ్ధుడైన హెచ్ఎం శ్రీనివాసులు వెంటనే వారిచ్చిన డబ్బులతో కార్పోరేట్ పాఠశాలలను తలపించేలా గోడలకు రంగురంగుల చిత్రాలు వేయించి పిల్లలను ఆకర్షించేలా కార్టూన్లతో అందంగా తీర్చిదిద్దారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు ఆకర్షించేలా ఉపయోగించుకొని తమ వంతు నాణ్యమైన విద్యాబోధన చేసి మంచి ఉన్నత విద్యావంతులను చేస్తామని హెచ్ఎం బండి శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలకు భారీ విరాళం అందజేసిన దాతలకు అంతులేని వందనాలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.

# వైద్య విద్య లైబ్రరీకి పుస్తకాల అందజేత

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**




వైద్య విద్య పూర్తి చేసుకున్న ఇద్దరు అక్కచెల్లెళ్ళు తాము చదువుకున్న వైద్య విద్య పుస్తకాలను వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల లైబ్రరీకి అందజేశారు. పట్టణానికి చెందిన ప్రభు వైన్స్ యజమానిగా గుర్తింపు పొందిన విజయ్ గౌడ్ తన ఇద్దరు కూతుళ్లు డాక్టర్ సాయి సోనీ, డాక్టర్ సాయి దివ్య లను ఎంబిబిఎస్ చదివించాడు. వారు ఏకకాలంలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న తర్వాత విలువైన వైద్య విద్య పుస్తకాలను పేద విద్యార్థులు ఉపయోగించుకునేలా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు చేతులమీదుగా లైబ్రరీకి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సామాజికవేత్త పోచా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై పిటిజి విద్యార్థుల ప్రతిజ్ఞ

**- చెడు వేసనలకు దూరంగా ఉండి...**
**ఉపాధ్యాయులు నేర్పిన బోధన అవలంబించుకోవాలి...**
**- పి టి జి. ప్రిన్సిపల్ పద్మావతి**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 14:

డ్రగ్స్ నిర్మూలనపై పి టి జి విద్యార్థులు ఏకతాటిపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. గురువారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో పిటిజి హాస్టల్లో మారకద్రవ్యాల నిర్మూలనకై కృషి చేస్తామని ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. మారకద్రవ్యాల నిర్మూలపై జరుగుతున్న పోరాటంలో విద్యార్థుల మంతా భాగస్వామ్యం అవుతామని, చెడు వేసనాలు, డ్రగ్స్ కు బానిసలం కాకుండా ఉంటామన్నారు. ఎవరైనా గుర్తు చప్పుడు కాకుండా డ్రగ్స్ అమ్మకం,



కొనడంతో పాటు రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేస్తామన్నారు. మారకద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వ ఎంతో సంకల్పంలో ముందుకు వెళుతున్నప్పటికీ అందుకు మా వంతు సహకారంగా మేమందరం భాగస్వాములమవు తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యాలయ ప్రిన్సిపల్ నిమ్మల పద్మావతి మాట్లాడుతూ......విద్యార్థులు జీవితంలో ఆల్కహాల్, కోక్సైన్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని విద్యార్థులకు సంపూర్ణంగా వివరించారు. విద్యార్థులు విద్యాలయంలో ఉపాధ్యాయులు నేర్పించే మంచి బుద్ధులను నేర్చుకుని భవిష్యత్తులో ప్రతిభావం తులుగా మీ తల్లిదండ్రులు ఆశించిన విధంగా ఎదగాలన్నారు. చెడు అలవాట్లకు ఎంత దూరంగా ఉంటే అంత ప్రయోజకులు అవుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు తమను తాము కాపాడుకుంటూ భవిష్యత్తులో దేశ ప్రగతికి సూచికలుగా నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధికి పాటుపడిందని ఇందులో భాగంగానే వసతి గృహాల్లో, గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో 40% మెస్ చార్జీలను పెంచి ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి జిల్లా కార్యవర్గం ఎంపిక

**-జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



బిజెపి జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు నారాయణ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పెద్ది రాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన లు ఎంపికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా బాశెట్టి శ్రీనివాసులు పద్మమ్మ శివారెడ్డి గోర్ల బాబురావు రాఘవేందర్ గౌడ్ మొరార్జీ నాయక్ లు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ పురుషోత్తం రెడ్డి ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# నల్ల పోచమ్మ హుండీ లెక్కింపు



ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 14:

కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ భక్తుల మధ్య హుండీ లెక్కింపు గురువారం జరిగింది. కూచన్ పల్లి ఆలయ ఈవో శ్రీనివాస్, తునికి ఆలయ ఈవో రంగారావుల ఆధ్వర్యంలో ఉండి లెక్కించారు. నాలుగు నెలల హుండి ఆదాయం 7 లక్షల 43000 వచ్చింది. వచ్చిన ఆదాయాన్ని దేవాదాయ శాఖ ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రాములు, మాజీ సర్పంచ్ సాయిలు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం



**పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య**

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 14

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పార్టీ సీనియర్ నాయకుడు పెద్దగాని సోమయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులను యశస్విని రెడ్డి గుర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లో తీసుకుపోయి ప్రచారం చేయాలి, గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఎలా గెలిపించారో రాబోయే ఎన్నికల్లో వారు కష్టపడి కార్యకర్తలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసమే నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలందించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఝాన్సీ యశస్విని రెడ్డిలు పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ జెండాకు అండగా ఉన్నారు, పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వ్యక్తులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు, తెలంగాణ కోసం ఎంతమంది బలైన కాంగ్రెస్ పార్టీ గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చి లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టి సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, గోపి నాయక్, సురేందర్ నాయక్, పరశురాములు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి విద్యార్థులకు ఎమ్మెల్యే అన్నప్రాసన

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:





మండల పరిధిలోని మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వపు విద్యను అందించాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ సెక్రెటరీగా బొలమోని కుమార్

**-నియామక పత్రం అందజేసిన డీఈఓ అబ్దుల్ ఘని.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధికారిగా బోలెమోని కుమార్ నియమితులయ్యారు. వనపర్తి ప్రభుత్వ బాలుర హైస్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహించే కుమార్ కు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీగా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం డీఈవో అబ్దుల్ ఘని ఆయనకు నియామక పత్రం అందజేశారు.